01ATP13F_01ATP13F.qxd 13-07-2023 PM 11:08 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 14 జూలై 2023 పేజీలు : 04

# నాసిన్ కేంద్రం సత్యసాయి జిల్లాకు తలమానికం

- నాసిన్ కేంద్ర భవన నిర్మాణం పనులను ఆగస్టు నాటికి పూర్తి చేయాలి - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



నాసిన్ కంపెనీ నమూనాను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన

**గోరంట్ల,జూలై 13,ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించే నాసిన్ భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు.గురువాలం జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పాల్గొన్నారు.నాసిన్ ప్రధాన కేంద్రం వద్ద మంత్రికి కలెక్టర్ అరుణ్ బాబు స్వాగతం పలికారు.అనంతరం నాసిన్ భవన్ సమావేశ మందిరంలో పలు అంశాలపై మంత్రి సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుమారు 500 ఎకారాల విస్తీర్ణంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాసిన్ భవన నిర్మాణం పనులు వేతవంతంగా జరగాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం సహాచ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఆగస్టు నెలలోపు భవన నిర్మాణం పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేయాలని తెలిపారు.మౌలిక వసతులపై చర్చించారు.పది ఎకరాలలో కేంద్ర విద్యాలయం భవన నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయి,పాలసముద్రం మధ్య రైల్వే లైన్ 17.50 కిలోమీటర్ల ఉన్న పనులు చురుకుగా చేపట్టాలి,నాసిన్ క్యాంపస్ అంతా నిరంతరం విద్యుత్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి.గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి పాలసముద్రం చెరుకు నిరంతరం నీరు ఉండే విధంగా చర్యలు చేపట్టలి.నాసిన్ కేంద్రం పరిసర ప్రాంతాలలో పచ్చదనంతో ఉండే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ,సామాజిక అటవీ వన విభాగం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టాలని రిసెప్షన్ బ్లాక్,ఎఫ్ఎసి,అడ్మినిస్ట్రేషన్ బ్లాక్,ఆఫీషర్స్ కాలనీ,హాస్టల్ బ్లాక్,రోడ్లు పనితీరు గురించి సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో నాసిన్ ప్రతినిధి నారాయణస్వామి,అనేపమ పట్నాకర్,జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు,జాయింట్ కలెక్టర్ చేతన్,ఎప్పి మాధవరెడ్డి,నాసిన్ అధికారులు క్రాంతి కుమార్‌రెడ్డి,రవీంద్ర గుప్తా,ఆర్డీఓ భాగ్యరేఖ,ఇతర శాఖ అధికారులు,తహాశీల్దార్ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో రాష్ట్రానికి ఏడాదికి సగటున రూ.13వేల కోట్ల పెట్టుబడులు

-కియా ఇండియాకు అన్ని విధాలుగా ప్రభుత్వం నుంచి సహకారాన్ని అందిస్తున్నాం.. - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

- కోవిడ్ పరిస్థితుల్లో ఇబ్బంది కలగకుండా కియా ఇండియాకు సహకారాన్ని ప్రభుత్వం నుంచి అందించాం..

- కియా ఇండియాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరపున శుభాకాంక్షలు - రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్




మిలీనియర్ కారుతో మంత్రులు



మాట్లాడుతున్న ఆర్థికశాఖ మంత్రి, మాట్లాడుతున్న పరిశ్రమల శాఖ మంత్రి, మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

**పెనుకొండ, జులై 13 ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి సగటున ఏడాదికి రూ.13వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. పెనుకొండ మండలంలోని ఎర్రమంచి వద్దనున్న కియా మోటార్స్ కంపెనీ నాలుగేళ్లలో 10 లక్షల కార్ల ఉత్పత్తిని పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిజగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడి అండ్ వాణిజ్యం, చేనేత జౌళి శాఖ మ ంత్రి గుడివాడ అమర్‌నాథ్, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్, కియా మోటార్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ.. పెనుకొండ వద్ద నున్న కియా ఇండియా పరిశ్రమల్లో 10 లక్షల కార్లు ఉత్పత్తికి చేరుకోవడం శుభ పరిణామమన్నారుమీ ప్రాంతం అత్యంత వెనుకబడినదని, పెనుకొండ వద్ద 15వేల కోట్ల పెట్టుబడితో దాదాపు 20వేల మందికి ఉపాధి కల్పిస్తూ, అందులో 85 శాతం మందికిపైగా స్థానికులకు ఉపాధి కల్పించడం కియా నిబద్ధతకు నిదర్శనమన్నారు. 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇక్కడ ఏ పరిశ్రమ ఏర్పాటు చేసిన 75 శాతం స్థానికులకు ఉపాధి కల్పించాలని చట్టం తీసుకువచ్చామన్నారు. రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడి, వాణిజ్యం, చేనేత జౌళి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. కియా ఇండియా 2019 డిసెంబర్ నుంచి ఉత్పత్తి మొదలుపెట్టిన తర్వాత 10 లక్షల కార్లు ఉత్పత్తి పూర్తి చేసుకుందన్నారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. కియా ఇండియాలో 10 లక్షల కార్లను ఉత్పత్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. అతి తక్కువ వ్యవధిలో 10 లక్షల కార్ల ఉత్పత్తి అనేది ఎంతో గొప్ప విషయమన్నారు. కియా పరిశ్రమకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరమైన సహకారాలు అందిస్తున్నారన్నారు. పరిశ్రమ కోసం అవసరమైన భూమి, నీరు తదతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ మాట్లాడుతూ.. కియా ఇండియాలో పది లక్షల కార్ల ఉత్పత్తి అనేది గర్వించ దగ్గ విషయం అన్నారు. పెనుకొండ నియోజకవర్గ ప్రాంతంలో కియా ఏర్పాటు గొప్ప వరమన్నారు. పరిశ్రమ పరిధిలో సిఎస్ఆర్ యాక్టివిటీ కింద మరింత నిధులు ఖర్చు చేసి మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కియా ఇండికా ఎండి, సిఈఓ తేజిన్ పార్క్, చీఫ్ మాన్యుఫ్యాక్షరింగ్ ఆఫీసర్ చోయ్ మూన్‌హీ, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ, ప్రొడక్షన్ సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటేష్, కియా భారతదేశ విజన్ అంబాసిడర్ సోనమ్, పిఆర్ఓ తేజశ్వి, బండారి పాల్గొన్నారు.

# జిల్లాలో దివ్యాంగుల కేంద్రం ఏర్పాటుకు చర్యలు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, జూలై 13 ప్రభాతవార్త**

జిల్లాలో దివ్యాంగుల పునరావాస కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రం ఏర్పాటుపై డిడిఆర్‌సి మేనేజ్‌మెంట్ టీంతో పాటు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి, డిఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీదేవి, రెడ్ సొసైటీ జిల్లా కార్యదర్శి హరిణి, జిల్లా కో ఆర్డినేటర్ మోహనకృష్ణ, వికలాంగుల సంక్షేమశాఖ సూపరింటెండెంట్ రమణప్ప, సాల్మన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక వికలాంగులకు సరైన పునరావాసం కేంద్రం ఏర్పాటుకు, ఇతర సహాయం కోసం వారి అవసరాలపై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి తనకు సమర్పించాలని జిల్లా వికలాంగుల శాఖ అధికారి అబ్దుల్‌రసూల్‌ను ఆదేశించారు. వికలాంగులకు పునరావాస కేంద్రంలో వున్న వారి ప్రయోజనాలు, ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా పునరావాస కేంద్రం ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని దీనికై రెడ్ క్రాస్ సొసైటీకి అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన నివేదికను సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయడం, వినికిడి పరికరాలు అమర్చడం వంటివి చేపట్టేందుకు రెఫెరల్ ఆసుపత్రులకు సిఫారస్ అలాగే వికలాంగులకు ఉపకరణాలు అందచేసేందుకు చర్యలు చేపట్టాల్సి వుంటుందన్నారు. సిబ్బంది నియామకం, డిడిఆర్‌సి నందు మౌళిక సదుపాయాలు, వాటికి సంబంధించిన తాత్కాలిక ఏర్పాట్లపై కూడా చర్చించారు. అలాగే డిఆర్‌డిఎ ద్వారా పెన్షన్లు, బిడ్డ జన్మించిన తక్కువ వ్యవధిలోనే వైకల్యాలు ఏమైనా వుంటే గుర్తించడానికి ఐసిడిఎస్ శాఖ ద్వారా చర్యలు, వికలాంగులకు సదరం సర్టిఫికెట్లను డిఎంహెచ్ఓ ద్వారా అందచేయాల్సి వుంటుందని తెలిపారు. ఉపాధి కల్పన అధికారిశాఖ ద్వారా కూడా వికలాంగుల పునరావాసం కేంద్రంలోని దివ్యాంగులకు వివిధ శిక్షణ, అవగాహన కార్యక్రమాల సేవలు అందించాల్సి వుంటుందని తెలిపారు. అనంతరం వికలాంగుల పునరావాస కేంద్రం ఏర్పాటుకు భవనాన్ని పరిశీలించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

# వైసీపీ ప్రభుత్వంలో రైతులకు రక్షణ ఎక్కడ..

- రైతన్నలకు గిట్టుబాటు ధర ఎక్కడ.. - దళారుల మధ్య మోసపోతున్న రైతన్నలు.. ఆర్‌బికె కేంద్రాల వల్ల రైతన్నలకు ఏమి న్యాయం జరిగింది..

- జగన్‌రెడ్డి నొక్కిన బటన్‌కి ఫలితం ఎక్కడ..? ఇదేనా గ్రామాల అభివృద్ధి మద్యం అమ్మకాల మీద అప్పు తెచ్చుకున్న జగన్‌రెడ్డి - టీడీపీ సీనియర్ నేత పిజెఆర్



మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నేత పిజెఆర్

**అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో**

వైసీపీ ప్రభుత్వంలో రైతన్నలకు రక్షణ కరువైందని రైతన్నల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేదని దళారులమధ్య రైతన్నలు మోసపోతున్నారని వైసీపీ ప్రభుత్వంపై పెరుమాళ్ల జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి, అనంతపురం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రైతుల కోసం ఏర్పాటు చేసిన పార్టీ మా పార్టీ అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పుకుంటూ వస్తున్నారు కానీ వాస్తవాలలోకి వెళితే.. రైతన్నలకు పండించిన పంటలకు కనీసం గిట్టుబాటు ధరలు కల్పించలేదన్నారు. ధరలు ఉంటే దళారుల మధ్య రైతన్నలు మోసపోతున్నారన్నారు. రైతన్నలు పండించిన పంటలను రైతన్నల రక్తం పండించి పండించిన పంటను దొంగలిస్తుంటే వైసీపీ ప్రభుత్వం ఏమి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల దినోత్సవం సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గంలో నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం కింద అకౌంటులలో డబ్బులు వేస్తామని చెప్పిన జగన్‌రెడ్డి బటన్ నొక్కినప్పటికీ ఇంతవరకు రైతన్నల అకౌంట్‌లో నగదు జమ కాలేదన్నారు. నష్టపరిహారం కింద కొంత మంది రైతన్నల పేరు మాత్రమే ఉన్నాయన్నారు. మద్యపాన నిషేదం చేస్తామని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న మద్యపాన నిషేదం నవరత్నం మరిచి మద్యం అమ్మకాల మీద అప్పు తెచ్చుకున్న ఘనత జగన్‌రెడ్డికి దక్కిందన్నారు. మద్యం అమ్మకాలు చేసుకుంటున్న మీరు ప్రజల ఆరోగ్యానికి కాపాడుతారా అని అన్నారు. చదువుకుంటున్న కుటుంబానికి ఒకరికి అమ్మఒడికింద నగదు వేస్తానని జగన్‌రెడ్డి బటన్ నొక్కినప్పటికీ ఇంత వరకు కొంత మందికి అమ్మఒడి డబ్బులు పడలేదన్నారు. అకౌంట్‌లలో పడిన అమ్మఒడి డబ్బులు 2వేల పట్టుకొని 13వేల మాత్రమే వేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలు వలసలు పోకూడదని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకాన్ని ఏర్పాటు చేసి ఉపాధి హామీ కింద పని కల్పిస్తూ ఉంది. ఉపాధి హామీ పథకం డబ్బులు కూడా వాడుకుంటున్న ఘనత జగన్‌రెడ్డికి దక్కిందన్నారు. ఈరజు చూస్తే డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఒక్క ఛాన్స్ అని జగన్‌మోహన్‌రెడ్డి గద్దెనెక్కి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ తెలుగుదేశంపార్టీ హామీలు ఇచ్చిన పథకాల ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మనమందరం కలిసి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు.

# నిస్వార్థ సేవకుల మనోభావాలు దెబ్బతీస్తావా..

- పవన్‌కళ్యాణ్ తీరుపై ఎమ్మెల్యే అనంత ఆగ్రహం



లబ్దిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జూలై 13 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తున్న వాలెంటీర్ల మనోభావాలు దెబ్బతీసేలా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలోభాగంగా గురువారం రాణినగర్, అశోక్‌నగర్, రాజీవ్‌కాలనీలలో క్యాంపులను నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని వివిధ సేవలకు సంబంధించిన లబ్దిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో సచివాలయ వ్యవస్థ వార్డు వాలెంటీర్ వ్యవస్థలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. కరోనా వటి విపత్తులోనూ, వరదలు సంభవించిన సందర్భాల్లో సచివాలయ సిబ్బందితోపాటు వార్డు వాలెంటీర్లు ప్రాణాలకు తెగించి నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించారన్నారు. వాలెంటీర్ల వ్యవస్థ వల్ల ప్రజలలో వారు మమేకమవుతున్నతీరుతో తమకు భవిష్యత్తు లేదన్న భయంతో పవన్‌కళ్యాణ్ వాలెంటీర్ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. వాలెంటీర్లలో 65 శాతానికిపైగా మహిళలే ఉన్నారని, సచివాలయ వ్యవస్థలో వాలెంటీర్లు కూడా భాగమని, ఆయా వ్యవస్థలపై ఎలాంటి అవగాహన లేకుండా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ చంద్రబాబునాయుడులు అర్థం కాని పరిస్థితి ప్రజల్లో ఉందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో సంక్షేమ పాలన ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గౌస్‌బేగ్, కార్పోరేటర్లు సైపుల్లా బేగ్, సుమతి, నాగమణి, దేవి, లక్ష్మిదేవి, నరసింహులు, వెంకటరమణ, లీలావతి, సర్పంచు ఆశాబి, జేసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న, ఎంపిటిసి సంధ్య తదితరులు పాల్గొన్నారు.




# యుసిసిపై ఆ పార్టీలు తమ వైఖరి వెల్లడించాలి

- ద్రోహం చేసిన పార్టీలతో స్నేహం చేస్తున్నాయి - భూ పంపిణీలో చిత్తశుద్ధి ప్రకటించుకోవాలి

- మీడియా సమావేశంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎంఎ బేబి



సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు మాట్లాడుతున్న బివి రాఘవులు

**అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో**

యూనియన్ సివిల్ కోడ్ ( యుసిసి)పై రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీ, జనసేన తమ వైఖరిని స్పష్టం చేయాలని సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలో జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశాలకు బివి.రాఘవులు, ఎంఎ.బేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం రేడియెంట్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బివి.రాఘవులు, ఎంఎ.బేబి, అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బివి.రాఘవులు మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యూనియన్ సివిల్ కోడ్ అంశాన్ని కేంద్రం ముందుకు తీసుకొస్తోందని తెలిపారు. దేశంలో ప్రతి మతానికి ఒక పర్సనల్ లా ఉందని పేర్కొన్నారు. ఇందులో మహిళలకు వ్యతిరేకంగా నున్న వాటిని మొదట సమీక్షించి, అన్నింటిలోనూ సమానత్వాన్ని తీసుకొచ్చాక దీన్ని అమలు చేయాలని తమ పార్టీ సూచిస్తోందన్నారు. మొదటి లా కమిషన్ ఇది వరకే దీనిపై రిపోర్టును ఇచ్చియుందని గుర్తు చేశారు. ఆ రిపోర్టును ఇంత వరకు బయట పెట్టకుండా, మరో లా కమిషన్ వేసి హడావుడి చేయడం వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే అని విమర్శించారు. ఒక క్రమ పద్ధతిలో అన్ని పర్సనల్ లాలను సమీక్షిస్తూ ముందుకు పోవాలని మొదటి లా కమిషన్‌యే సూచించి ఉందని గుర్తు చేశారు. ఆ రకంగానే అమలు చేయాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. దీనిపై దేశ వ్యాప్తంగా ఇంత పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నా రాష్ట్రంలోని ప్రధాన పార్టీలపై వైసీపీ, టిడిపి, జనసేనలు పెదవి విప్పకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీలు దీనిపై తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయన్నారు. ద్రవ్యోల్బణం 4.8 శాతం నమోదైందని చెప్పారు. అన్ని రకాల నిత్యావసర సరుకుల ధరలు 10 నుంచి 20 శాతం పెరిగాయని చెప్పారు. ఈ ధరల

మిగతా 3లో...

# మతతత్వ ప్రజా వ్యతిరేక బిజెపిని గద్దె దింపాల్సిందే

అనంత బహిరంగ సభలో సిపిఎం నేతలు బేబి, బివి.రాఘవులు,గఫూర్




బహిరంగ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

**అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో**

దేశానికి అత్యంత ప్రమాదకరంగా మారిన మతతత్వ, ప్రజా వ్యతిరేక బిజెపిని గద్దె దింపడమే లక్ష్యమని సిపిఎం కేంద్ర పోలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ.బేబి పేర్కొన్నారు.నగరంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ముఖ్య అథిదిగా హాజరైన బి.వి.రాఘవులు మాట్లాడుతూ నిత్యావసరాలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. ధరల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలు బిజెపి అడుగులకు మడుగు లోత్తున్నాయని విమర్శించారు. విభజన సమయంలో రాష్ట్రానికిచ్చిన ఏ ఒక్కహామీని కేంద్రం నెర వేర్చకున్నా గట్టిగా అడిగే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదని విమర్శించారు. ఆ పార్టీతో కలిసి పనిచేసే ఇతర రాజకీయ పక్షాల ఓటమికి కూడా పనిచేస్తామని తెలిపారు.కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ. గఫూర్ మాట్లాడుతూ ప్రజల మధ్య వైషమ్యాలు పెంచే బిజెపిని ఇంటికి పంపాల్సిందేనని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప, సావిత్రి, బాలరంగయ్య,సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



03ATP13_03ATP13.qxd 13-07-2023 PM 11:10 Page 1



# బీసీ కార్పొరేషన్ ఈడీగా సుబ్రమణ్యం బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, జూలై 13 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా డి.సుబ్రమణ్యం గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఈడీ నాగముని రెండు నెలల క్రితం రిటైర్ట్ అయ్యారు. ఇన్‌ఛార్జ్ బాధ్యతలను బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారికి అప్పగించారు. చిత్తూరు జిల్లాలో బీసీ కార్పొరేషన్ ఈడీగా పనిచేస్తున్న డి.సుబ్రమణ్యంను జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతన ఈడీ మొదట జిల్లా కలెక్టర్ ఎన్.గౌతమిని మర్యాదపూర్వకంగా కలిసి తన కార్యాలయంలో ఈడీగా బాధ్యతలు స్వీకరించారు. నూతన ఈడీకి ఏఈవో విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఈడీ మాట్లాడు తూ...తనది సొంత ఊరు అనంతపురం అని, 1991లో జిల్లా కలెక్టర్ బీసీ కార్పొరేషన్ కార్యాలయం సెక్షన్ రైటర్‌గా ఉద్యోగం ఇచ్చారని, 1994లో జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందానని, 1998లో సీనియర్ అసిస్టెంట్‌గా జిల్లాలోనే పని చేశానని, 2016లో ఏఈ వోగా పదోన్నతిపై కర్నూల్ జిల్లాకు వెళ్ళానని, ఆ తర్వాత కడప, నెల్లూరు, అనంతపురం, కర్నూల్, అనంతపురంలో పనిచేస్తున్నప్పుడు 2021లో ఈడీగా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్ళానని తెలిపారు. ఆ తర్వాత 2023 జూలై 13న ఉమ్మడి అనంతపురం జిల్లా ఈడీగా బాధ్యతలు స్వీకరించానని, ఏఈ వోగా కడప, కర్నూల్, అనం తపురం జిల్లాల్లో పనిచేస్తున్నప్పుడు మూడు ఉత్తమ అధికా రిగా జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అవా ర్డులు అందుకు న్నట్లు తెలి పారు. బీసీ కార్పొరే షన్ ద్వారా జగగన్న చేదోడు, ఈబీసీ నేస్తం, కాపునేస్తం పథకాలు అమలు చేస్తున్నామని, ఈ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. నూతనంగా దోభీఘాట్ నిర్మాణంకు రూ.10 లక్షలు, మరుమ త్తులు కోసం రూ.3 లక్షలు అందజేస్తామని, వీటి కోసం వచ్చిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. అందరి సహకారంతో జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా విధులు నిర్వర్తి స్తానని నూతన ఈడీ వార్తకు తెలిపారు.


నూతన ఈడీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

## యుసిసిపై ఆ పార్టీలు తమ వైఖరి వెల్లడించాలి

*మొదటిపేజీ తరువాయి...* నియంత్రణకు కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి నిత్యావసరాల ధరలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రంలో పేదలకు 60 వేల ఎకరాల పంచుతామని మంత్రి వర్గంలో తీసుకున్న నిర్ణయం చిత్తశుద్ధితో అమలు చేసేదా లేక ఎన్నికల కోసం చేస్తున్నదా అన్నది ప్రశ్నార్థకంగా ఉందనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా అసైన్డ్ చట్టంలోనూ మార్పులు తీసుకొచ్చి 20 సంవత్సరాలు దాటితే అమ్ముకునే వెసులుబాటు కల్పించారన్నారు. ఇప్పటికే లక్షలాది ఎకరాలను కొంత మంది భూస్వాములు, పెద్దలు ఆక్రమించుకుని ఉన్నారన్నారు. వాటిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలని ప్రశ్నించారు. దళితులకు స్మశాన వాటికకు స్థలాల కేటాయింపు అదే రకంగా ఉందన్నారు. గతంలో 2008లో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగానున్న సమయంలోనే జీవో నెంబర్ 1235 ఇచ్చియున్నారన్నారు. ఆ తర్వాత 2022లోనూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ప్రకటన చేస్తారని గుర్తు చేశారు. అప్పుడు 45 రోజుల్లో దళితుల వాడలన్నింటికీ స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చియున్నారన్నారు. అవి ఇంత వరకు ఏమయ్యాయని ప్రశ్నించారు. తాజాగా చేసిన మంత్రివర్గ తీర్మాణంతోనూ అంతకన్నా జరిగేదేమి ఉంటుందన్నారు. ప్రకటనలు కాకుండా అమలుకు గడువు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వాలెంటీర్ల వ్యవస్థపై మీడియా ప్రతినిధులు అడిగిన దానికి ఆయన స్పందిస్తూ ప్రజలకు సేవలను దగ్గర చేడానికి ఒక వ్యవస్థ ఏర్పాటు చేయడం సరైంది. కానీ దాన్ని ఆచరణలో ఏమి చేస్తున్నారన్నది ప్రధానమైన అంశమన్నారు. రాష్ట్రంలో ఈ వ్యవస్థ ద్వారా స్థానిక సంస్థలు అధికారాలను, నిధులను నాశనం చేసే విధంగా ఉందన్నారు. పంచాయితీల పరిధిలోకి వీటికి తీసుకొచ్చి సక్రమంగా సేవలందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విపక్షాలు ఒక వ్యవస్థపైన ఆరోపణలు చేయడం కాకుండా నిర్దిష్టమైన ఆరోపణలు చేయడం చేయాలన్నారు. దాన్ని ప్రభుత్వమూ పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలా కాకుండా మొత్తానికి ఆరోపణలు చేయడం సరైంది క ఆదని అన్నారు. ఎ న్నికల్లో ఎవరితో పొత్తులన్న అంశంపై ఆయన మాట్లాడుతూ.. బిజెపి, దాని మిత్రపక్షా లుగానున్న పార్టీలను ఓ డించడమే తమ లక్ష్యమని చెప్పారు.

**యుసిసి అంటే అల్ట్రా కమ్యునికల్ కాల్యుకులేషన్ మారింది : ఎం.ఎ.బేబి**

యూనిఫాం సివిల్ కోడ్ కాకుండా అల్ట్రా కమ్యూనికల్ కాల్యూలేషన్స్ అనే అర్థం వచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి మార్చి వస్తోందని సీపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి విమర్శించారు. యూనిఫాం సివిల్ కోడ్ అంటూ ఈ శాన్య రాష్ట్రాలకు, గిరిజనులకు, క్రిష్టియన్స్, దీని పరిధిలోకి రావన్న మాటలను బిజెపి నాయకులు చెబుతున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికలకు దృష్టిలో ఉంచుకుని మతపరమైన విభజన ద్వారా లబ్ధి పొందేందుకు దీన్ని ముందుకు తీసుకొస్తోందని విమర్శించారు. అంతేకాకుండా కేంద్రంలోని బిజెపి దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడిలను ఒక రాజకీయ పరికరంగా వాడుతోందని ఎద్దేవా చేశారు. మహారాష్ట్ర ఇతర ప్రాంతాల్లో దీని ఉపయోగించే ప్రభుత్వాలను పడగొట్టి అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు.

# క్షీర పునీతుడు పవన్‌కళ్యాణ్

**- వాలెంటీర్ల పవన్ దిష్టిబొమ్మ దగ్ధానికి నిరసనగా గాంధీ బొమ్మ వద్ద మౌన ప్రదర్శన..- నాయకులను అరెస్టు చేసిన పోలీసులు.. చోటు చేసుకున్న ఉద్రిక్తత..- ఎట్టకేలకు పాలాభిషే కం చేసిన జిల్లా కార్యదర్శిలు జయమ్మ, నగర కార్యదర్శి జక్కిరెడ్డి పద్మావతి, వీర మహిళలు పార్వతి, దాసరి సునీత - తగ్గేదేలేదంటు వైసీపీ పై కౌంటర్ ఎటాక్.. నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య**

అనంతపురం అర్బన్, జులై 13 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షులు టిసి.వరణ్ ఆదేశాల మేరకు నగర కమిటీ ఆధ్వర్యంలోజాతీయ నేతల స్ఫూర్తిని అందిపుచ్చుకుని పోరాట పటిమన ప్రదర్శిస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సైనికులం మేము. వైసీపీ ఉడుత ఊపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని అనంతపురం నగర, జిల్లా జనసేన నాయకులు అన్నారు. వాలెంటీర్ల వ్యవస్థ లో కొందరు చేస్తున్న ఆకృత్యాలు ప్రశ్నించిన జనసేన అధినేత పవన్‌కళ్యా ణ్‌ను రాజకీయంగా ప్రత్యక్షంగా ఎదుర్కోలేక మహిళ వాలెంటీర్లను అడ్డుపెటుకుని వైసీపీ నాయ కులు పవన్‌కళ్యాణ్ దిష్టి బొమ్మలను దగ్ధం చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నగర కమిటీ ఆధ్వర్యంలో ఇందుకు నిరసనగా గురువారం స్థానిక క్లాక్ టవర్ వద్దనున్న గాంధీ విగ్రహం వద్ద మౌన ప్రదర్శన చేపట్టారు. పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి క్షీర పునీతుడు పవన్‌కళ్యాణ్ అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని అరెస్టు చేసే ప్రయత్నం చేయగా వారు తీవ్రంగా అడ్డుకున్నారు. మౌన పోరాటం చేయడం.. మా నాయకుని చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం కూడా నేరమేనా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు సంజీవరాయుడు, కిరణ్‌కుమార్, అవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జిక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, వెంకటనారాయణ, హుస్సేన్, దరజ్‌బాషా, కుమ్మర మురళీ, విశ్వనాథ్, వెంకటరమణ, నెట్టిగంటి హరీష్, ఆకుల ప్రసాద్, ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు గల్లా హర్ష, చిరు, చరణ్, కాకర్ల శీన, హిద్దూ, నజీమ్, ప్రవీణ్‌కుమార్, బాబ్జాన్, పెండ్లి మల్లిశీన, నవీన్, అశోక్, సల్మాన్, నౌషాద్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



మౌన దీక్ష చేస్తున్న వారు - అరెస్టు చేస్తున్న పోలీసులు

## టిడిపికి పట్టిన గతే వైసీపీకి తప్పదు

**- అంగన్‌వాడీలకు సీఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి**
**- ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ**

అనంతపురం అర్బన్, జులై 13 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించకుండా విస్మరించాలని చూస్తే గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి పట్టిన గతే ప్రస్తుతం అధికార వైసీపీకి ప్రభుత్వానికి పడుతుందని ఆంధ్రప్రదేశ్ అంగనవాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ హెచ్చరించారు. గురువారం రోజు అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా అంగన్‌వాడలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా 36గంటల నిరసనలు చేపడితే సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడారు. అంగన్‌వాడీలకు సంపూర్ణ పోషణ, బిల్లులు చెల్లించాలన్నారు. మెయిన్ వ ర్కర్లతో సమానంగా మినీ వర్క ర్లను గుర్తించాలన్నారు. ఉ ద్యోగోన్నతుల్లో రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. అంగన్‌వాడీలపై యాప్‌ల భా రాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల, జిల్లా కోశాధికారి జమున, శ్యామల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

# జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుభిక్షం

పామిడి, జులై 13 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూనే అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూ తను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సు భిక్షంగా ఉన్నారని జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామ ధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని ఎద్దుల పల్లి గ్రామంలో గురువారం సమ స్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచు వెంకట రమణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈసం దర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామ ధుసూదన్‌రెడ్డి మాట్లా డుతూ ప్రజాభ్యు న్నతిని ఆకాంక్షిస్తూ అమలు చేస్తున్న పథకా లన్నింటినీ ప్రజల వద్దకే చేరవేస్తున్న ఘనత ముఖ్య మంత్రి జగన్మో హన్‌రె డ్డికే దక్కుతుందని కొనియాడారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికీ పథకా లను అమలు చేసి ప్రభుత్వం వారికి లబ్దిని చేకూర్చిందని ఈక్రమంలో అర్హులైన వారికి వేర్వేరు కారణాలతో లబ్ధి చేకూరని వారికి కూడా సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష ద్వార ప్రతి ఇంటికెళ్ళి లబ్దిని చేకూర్చి జనన, మరణ, కుల, ఆధాయ, సిసిఆర్‌సి కార్డులు, రేషన్ కార్డులు వంటి 11 రకాల సర్వీసులను ఎలాంటి ఫీజు లేకుండానే ఉచి తంగా అందించటానికి చర్యలు చేపడుతుండటం గర్వించదగ్గ విష యం అన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారా యణరెడ్డి, ఎంపీడీఓ ప్రభాకర్, తహశీల్దార్ సునీతాబాయి, ఈఓఆర్‌డి శశికళ, ఆర్ఐ క్రాంతి కుమార్, ఎంపీటీసీ సభ్యుడు సుధాకర్‌శర్మ, పంచాయతీ కార్య దర్శి చంద్ర మౌళి, నాయకులు వీరాంజనేయులు, సాయినాథ్‌రెడ్డి, నీలూరు హరి నాథ్‌రె డ్డి, సంజీవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్, సచివాలయ ఉద్యోగులు, వాలం టరీలు తదితరులు పాల్గొనా న్నరు.


సభలో మాట్లాడుతున్న లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి.


మంజూరైన ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న లావనూరు

## అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేంత వరకు మా పోరాటం ఆగదు - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో

అగ్రి గోల్డ్ బాధితులను ఆదుకుంటానని నమ్మబలికి ఓట్లు దండుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు వారిపట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నాడని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు నారాయణ స్వామి విమర్శించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖ ర్‌రెడ్డి భవనంలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. అసోషియే షన్ జిల్లా అధ్యక్షులు నారాయణప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నారాయణస్వామితోపాటు అసోషియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర ముఖ్య అతిథులుగా హ్యాజరయ్యారు. ఈ సంద ర్భంగా నారా యణస్వామి మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తా మని మాట ఇచ్చి సీఎం జగన్ మాట తప్పి, మడమ తిప్పా డని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్, కుళ్లాయప్ప, రఫి, వాసుదేవరావ్, మహబూబ్ బాషా, కణేకల్ ఎరిస్వామి, సంజీవప్ప తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి

## పంచ్ ప్రభాకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**- వైఎస్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి మన్నీల నాగేంద్ర**

అనంతపురం కల్చరల్, జులై 13 ప్రభాతవార్త

దళితులను అసభ్యకరంగా కులం పేరుతో దూషిస్తున్న ఎన్ఆర్ఐ పంచ్ ప్రభాకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యువజన శ్రామిక సంఘం (వైఎస్ఎస్) రాష్ట్రప్రధాన కార్యదర్శి మన్నీల నాగేంద్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్లు అవసరమా.. భారతరాజ్యాంగంలో దళితులకు కల్పిస్తున్న హక్కులను రద్దు చేయాలంటూ సామాజిక మాధ్యమాల్లో ఎన్ఆర్ఐ పంచ్‌ప్రభాకర్ మాట్లాడటం తగదన్నారు. దళితుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్న పంచ్‌ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జెన్నే నాగభూషణ, నీలకంఠ, ఆంజినేయులు, రాముడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైఎస్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి మన్నీల నాగేంద్ర

## గొల్లపల్లి సమీపంలోని ప్రభుత్వ భూములను అక్రమదారుల నుంచి కాపాడి గ్రామ అభివృద్ధికి కేటాయించాలి

**గొల్లపల్లిలో ఆర్‌బికే నిర్మాణానికి నా స్వంత 50 లక్షలు విలువ చేసే 13 సెంట్లు స్థలం ఇచ్చాం - ప్రభుత్వ భూములను అక్రమించిన అక్రమదారులను నుంచి వాటిని స్వాధినం చేసుకుని ఇల్లులేని పేదప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి**
**జగనన్న సురక్ష కార్యక్రమంలో తహశీల్దార్‌ను కోరిన వై.రామకృష్ణారెడ్డి**

అనంతపురం రూరల్,జులై 13 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందరికి సంక్షేమ పథకాలు అందాలనే ఉద్యశ్యంతో జగనన్న సురక్ష పథకంను ప్రవేశఎట్టడడం జరిగిందని కామారుపల్లి ఎంపిటిసి వై.రజిత రామకృష్ణారెడ్డి తెలిపారు.గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంను కామారుపల్లి పంచా యితీ గోల్లపల్లిలోని ఆర్‌బికేలో అధికా రులు మల్లికార్జున,శ్రీధరమూర్తి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి వై.రజిత రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనంత రూరల్ మండలం కామారుపల్లి పంచాయితీ గొల్లపల్లి సమీపంలోని ప్రభుత్వ భూములను భూఅక్రమదారుల అక్రమించుకోవడం జరిగిందని వారి నుంచి ఆ భూములను కాపాడి గ్రామ అభివృద్ధికి కేటాయించాలన్నారు. గొల్లపల్లిలో ఆర్‌బికే నిర్మాణానికి ప్రభుత్వ స్థలం లేకపోతే నా స్వంత 50 లక్షలు విలువ చేసే 13 సెంట్లు స్థలం ఇచ్చి అక్కడ ఆర్‌బికే సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసే భవనాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలాలు లేక మా స్వంత స్థలాలు ఇచ్చి గ్రామ అభివృద్ధికి పాటుపడుతుంటే గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములను భూఅక్రమదారులు అక్రమించుకోవడం జరుగుతుందని కావున ప్రభుత్వ భూములను అక్రమించిన అక్రమదారుల నుంచి వాటిని స్వాధినం చేసుకుని ఇల్లులేని పేదప్రజలకు ఇంటి స్థలాలకు, అదే విధంగా రాబోయే రోజుల్లో ప్రభుత్వ భవనాలు నిర్మాణానికి కేటాయించాలని జగనన్న సురక్ష కార్యక్రమంలో తహశీల్దార్‌ను వై.రామకృ ష్ణారెడ్డి కోరారు. నేడు జగనన్న సురక్ష పథకంతో ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందని అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలా నా సేవలు,ఫలానా పదజకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజులు పాటు ప్రతి ఇంటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకునిఈపథకం లో11 రకాలసే వలు ప్రజలకుఉచితంగా అందివడం జరుగుతుందనికుల, ఆదాయ, జనన, మరణ,వివాహ,కుటుంబ సభ్యుల,ధ్రు వీకరణ పత్రాలు, మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్‌కు పోన్ నెంబర్ అను సంధానం, పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల్డ్ మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రుసుం లేకుండా అందివడం జరుగుతుందని వారం రోజుల పాటు ప్రతి ఇంటికి తిరిగి తెలప దంతో ఆ సేవలకు ధరఖాస్తు చేసు కున్న వారికి నేడు అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవల పత్రాలను అందివడం జరిగి ందన్నారు. ఈ పథకం ప్రజలకు మరింత రక్షగా ఉంటు ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయడం జరుగుతుందని కావున ఈ పదజకంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ సలహ మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి, ఏఓ శశికళ,వైకాపా నాయకులు,సచివాలయ సిబ్బంది,వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వై.రామకృష్ణారెడ్డి

## జూన్ నెలలో బదిలీ పొందిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

**- అక్రమ బదిలీలను రద్దు చేయాలి - యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప**

అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త

2023 జూన్ నెలలో బదిలీ పొంది కొత్త పాఠశాలలో చేరిన ఉపాధ్యాయులకు నెల రోజులు గడిచినా చాలా మందికి ఇంత వరకు జీతాలు అందక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు లోన్లు తీసుకున్నవారికి బ్యాంకు వారు ఫైన్‌లు వేస్తున్నారు. ఆరోగ్య సమస్యలు, కుటుంబ ఖర్చులకు కూడా ఇబ్బందికరంగా మారిందని వెంటనే వీరందరికీ జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో జీతాలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించి జీతాలు ఇవ్వకపోతే డీఈఓ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరి ంచారు. జిల్లా ప్రధాన కార్యదర్శిని గోవిందరాజులు మాట్లాడుతూ.. బదిలీలకు ముందు బదిలీల తర్వాత కూడా దాదాపు ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపుగా 45 మంది వరకు అక్రమ బదిలీల ద్వారా వారికి అనుకూలమైన పాఠశాలలో చేరడం జరిగింది. వెంటనే ఈ బదిలీలను రద్దు చేయాలని డిమా ండ్ చేశారు. సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం బదిలీలలో బ్లాక్ చేసిన పోస్టులలో అక్రమ బదిలీల ద్వారా వస్తున్న వారికి పోస్టింగ్ ఇవ్వడం ప్రభుత్వం యొక్క ద్వంద్వ నీతి అర్థమవుతుందని తెలియజేశారు. ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వమని మాది స్వచ్ఛమైన ప్రభుత్వాన్ని చెబుతున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడి దొడ్డిదారిన బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోగౌరవాధ్యక్షులు ఎస్‌వివి రమణయ్య, ఉపా ధ్యక్షు లు ఆర్.రామప్ప చౌదరి, సరల, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేం ద్రమ్మ, ఆడిట్ కమిటీ మెంబర్ సుబ్బరాయుడు, వివిధ మండలాల నుంచి హాజరైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సభ్యులు, జిల్లా అధ్యక్షులు లింగ మయ్య జిల్లా కార్యదర్శి ప్రమీళ హాజరు కావడం జరిగింది.


నిరసన తెలియజేస్తున్న దృశ్యం

## జగనన్న సురక్ష పదజికంతో పేదప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువ

**జగనన్న సురక్ష కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధరమూర్తి.**

అనంతపురం రూరల్, జులై 13 ప్రభాతవార్త:

జగనన్న సురక్ష పథకంతో పేదప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ కావడం జరుగుతుందని ఎంపిటిసి వై.రజిత రామ కృష్ణారెడ్డి,వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సుబ్బారెడ్డి ,అధికారులు మల్లికార్జున, శ్రీధరమూర్తి తెలిపారు.గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంను గోల్లపల్లిలోని ఆర్‌బికేలో ఎంపిటిసి వై.రజిత రామకృష్ణారెడ్డి అధ్యక్షతన అధికారులు శ్రీధరమూర్తి నిర్వహించి జగనన్న సురక్షలో11 సేవలకు ధరఖాస్తు చేస్తున్న వారికి మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్య శ్యంతో సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగి ందని అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు,ఫలానా పదజకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజులు పాటు ప్రతి ఇంటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకుని ఈ పథకంలో 11 రకాల సేవలు ప్రజలకు ఉచితంగాఅందివడంజరుగుతుందనికుల,ఆదాయ,జనన,మరణ,వివాహ,కుటుంబ సభ్యుల,ధ్రువీకరణ పత్రాలు,మ్యుటేషన్ లావాదేవీలు,ఆధార్‌కు పోన్ నెంబర్ అనుసంధానం,పంట సాగు హక్కు కార్డు,కొత్త రైస్ కార్డు,హౌస్ హోల్డ్ మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రుసుం లేకుండా అందివడం జరు గుతుందని వారం రోజుల పాటు ప్రతి ఇంటికి తిరిగి తెలపడ ంతో ఆ సేవలకు ధరఖాస్తు చేసు కున్న వారికి నేడు అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవల పత్రాలను అందివడం జరిగిందన్నారు. ఈ పథకం ప్రజలకు మరింత రక్షగా ఉంటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయడం జరుగు తుందని కావున ఈ పథకంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనం తరం వివిధ రకాల పత్రాలకు ధరఖాస్తు చేసుకున్న 480 మందికి మం జూరు పత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో జేసి ఎస్ కన్వీనర్ మఠం శ్యాంసుందరశాస్త్రీ, ఏఓ శశికళ,ఏఈఓ మురళికృష్ణ, పం చాయితీకార్యదర్శి హీదయతూల్లా,విఆర్ఓ సాయికిరణ్, సచివాలయ కన్వీ నర్లు, గృహసారధులు,వైకాపా నాయకులు, వెంకటరాముడు, గుజ్జల ఈశ్వ రయ్య, ఎద్దన్న,మనోహర్‌రెడ్డి ,రోసిరెడ్డి,సచివాలయ సిబ్బంది గాయిత్రి,శ్రీపతి, అనిల్ కుమార్,మహబూబ్ భాష,వరలక్ష్మి, నందిని,ఇమ్రాన్, నిర్మలా, అను పమ్మ, వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహశీల్దార్ శ్రీధరమూర్తి.

## విద్య,వైద్యం,వ్యవసాయానికి సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట

**జగనన్న సురక్ష కార్యక్రమంలో వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సుబ్బారెడ్డి**

అనంతపురం రూరల్, జులై 13 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్య,వైద్యం,వ్యవసాయానికి పెద్ద పీట వేయడం జరిగిందని వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంను కామారుపల్లి పంచాయితీ గోల్లపల్లిలోని ఆర్‌బికేలో ఎంపిటిసి వై.రజిత రామకృష్ణారెడ్డి అధ్యక్షతన అధికారులు శ్రీధరమూర్తి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్య,వైద్యం, వ్యవసాయంలో సమూల మార్పులు తీసుకవచ్చి వాటికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. గతంలో ఏవైన ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందలంటే జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పినవారికి తప్ప మరోక్కకి వచ్చేవి కావని కా ని నేడు అలా కాకూండా పార్టీలేదు,కులంలేదు,మతం చూడకూండా అర్హ తతే ఉన్న ప్రతి ఒక్కరి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగు తుందన్నారు. అందులో భాగంగానే నేడు జగనన్న సురక్ష పథకంతో ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న ఉద్యశ్యంతో సిఎం వైఎస్.జగ న్‌మోహన్‌రెడ్డి ఈ పథకంను ప్రవేశ పెట్టడం జరిగిందని అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు,ఫలానా పథకం లబ్ది అందలేదనిచెప్పే అవకాశం ఉండకూడదని వారం రోజులు పాటు ప్రతి ఇంటికి వచ్చి మీ సమస్యలు తెలుసుకుని ఈ పథకంలో 11 రకాలసేవలుప్రజ లకుఉచితంగా అందివడం జరుగుతుందని కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ ,కుటుంబ సభ్యుల, ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్ లావాదేవీ లు,ఆధార్‌కు పోన్ నెంబర్ అను సంధానం, పంట సాగు హక్కు కార్డు, కొత్త రైస్ కార్డు, హౌస్ హోల్డ్ మాపింగ్ గల11 రకాల సేవలు ప్రజలకు ఎటువంటీ రుసుం లేకుండా అందివడం జరుగుతుందని వారం రోజుల పాటు ప్రతి ఇంటికి తిరిగి తెలపడంతో ఆ సేవలకు ధరఖాస్తు చేసుకున్న వారికి నేడు అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవల పత్రాలను అందివడం జరిగిందన్నారు. ఈ పథకం ప్రజలకు మరింత రక్షగా ఉంటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయడం జరుగుతుందని కావున ఈ పథకంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సుబ్బారెడ్డి.

## ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి**
**- ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 18న కలెక్టరేట్ దగ్గర మహా ధర్నాను జయప్రదం చేయండి**
**- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు పిలుపు**

అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో ఎఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కౌన్సిల్ సమావేశం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇ.కుళ్లాయిస్వామి అధ్యక్షతన నిర్వహజంచుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతున్న ఎఐఎస్ఎఫ్ మాజీ నాయకులు నారాయణస్వామి ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు మాట్లా డుతూ.. ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్క రించాలి, విద్యార్థులకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడతా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమో విద్యార్థులకు పెద్దపీట వేస్తానని గొప్పలు చెప్తా ఉన్న ప్రభుత్వ హాస్టల్‌లో మాత్రం విద్యార్థుల గోడు వినేవరే లేరని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ.కుళ్లాయి స్వామి, జి.చిరంజీవి, నగర కార్యదర్శి రమణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమామహేష్, ఆంజినేయులు, వెంకటనాయక్, వేణు, వంశీ, వినోద్, రాజేస్, చిరంజీవి అహ్మద్ శాంతరాజ్, శివసాయి, సుదీప్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.


ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు

# అంబేద్కర్ గురుకులాల్లో సీట్లులేవు

**- అనవసరంగా కార్యాలయానికి రావద్దండి - సీట్లు పిఇస్తామని ఎవరైనా చెబితే నమ్మొద్దండి - ప్రజలకు డిసిఓ మురళీకృష్ణ విజ్ఞప్తి**

అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో నడుస్తున్న గురుకుల పాఠశాల/కళాశాలలో ఐదో తరగతి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఏలాంటి ఖాళీసీట్లు లేవని ఉమ్మడి జిల్లా డిసిఓ మురళీ గురువారం ఒక ప్రకటన తెలిపారు. ఇది వరకు ఖాళీగా ఉన్న ఖాళీ సీట్లకు తాజాగా కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరిగిందన్నారు. 5వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లలో బాలురకు 81 సీట్లను, బాలికలకు 120 సీట్లను వివిధ క్యాటగిరి లో భర్తీ చేశామన్నారు. అదే విధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో బాలురకు 54 సీట్లను, బాలికలకు 89 సీట్లను కేటాయించామన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఏ గురుకుల పాఠశాలల్లో కూడా 5 నుంచి 9 తరగతికి సీట్లు ఖాళీ లేవన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఎవ్వరూ సిఫార్సు లేదా అభ్యర్థనలతో డిసిఓ ఆఫీసుకు రావద్దని తెలియజేశారు. ఎక్కడైనా ఖాళీ ఏర్పడితే తిరిగి పేపర్ ప్రకటన ద్వారా మెరిట్ ప్రకారంగా సీట్లు భర్తీ చేస్తామన్నారు. ఎందుకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు అన్ని సంఘాల నాయకులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


డిసిఓ మురళీ కృష్ణ

# నాని 30వ చిత్రం టైటిల్ 'హాయ్ నాన్న'

నేచురల్ స్టార్ నాని డిఫరెంట్ జోన్‌లోఉన్నారు.. ప్రతిసారీ తన సినిమాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు.. ప్రస్తుతం చేస్తున్న పాన్‌ఇండియా చిత్రానికి కోర్‌పాయింట్‌గా తండ్రీ కూతురు భావోద్వేగాలతో కూడిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకున్నారు.. నానికి జోడీగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్న ఈచిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ముందుగా చెప్పినట్టు తాజాగా గురువారం మేకర్స్ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈచిత్రానికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో హాయ్ నాన్న అనే టైటిల్ పెట్టారు. హిందీలో హాయ్ పాపా.. అనే టైటిల్‌ను లాక్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ చాలా ఆకట్టుకుంటోంది.. నాని భుజాలపై కూర్చున్న పాప, వెనుక నిలబడిన మృణాల్‌కి ఫ్లయింగ్ కిస్ ఇస్తుంది.. నాని,



మృణాల్ ఇద్దరూ చేతిలో మొబైల్‌ఫోన్లు పట్టుకుని కన్పిస్తున్నారు.. నాని బిజీబిజీగా కన్పిస్తుండగా, మృణాల్ తన ముఖంపై అందమైన చిరునవ్వుతో ముద్దును క్యాచ్ చేస్తూ కన్పిస్తోంది. నాని లిటిల్ ప్రిన్సెస్‌లుక్స్ చాలా అందంగా ఉంది.. క్యాజువల్ డ్రెస్సింగ్‌లో గిరజాల జుట్టు, లేత గడ్డంతో క్లాసీ లుక్ నాని కన్పించారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీఎత్తున నిర్మిస్తున్నారు. కోటి పరుచూరి సిఒఒగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మా బేబికి విపరీతమైన బజ్

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన తాజా చిత్రం బేబీ. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు.. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 14న విడుదల కానుం ది ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, ప్రీమియర్స్ ఓపెన్ చేయగానే ఫుల్ అయ్యాయని అన్నారు. కొత్త వాళ్లు కలిసి ఈసినిమాను చేశామన్నారు కానీ మా సినిమాకు



విపరీతమైన బజ్ వచ్చిందన్నారు. కంటెంట్ బాగుంది కాబట్టి ఇలాంటి క్రేజ్ వచ్చిందన్నారు. పక్కిం టి అబ్బాయిలా కన్పించే చిత్రాలు, కంటెంట్ సినిమాలే ఎందుకు చేస్తావ్ . మాస్ చేయొచ్చుగా అని అందరూ అడుగుతుంటారని, ప్రేమలో నిజాయితీగా ఉండటమే నా దృష్టిలో మాస్ అన్నారు. ఓ మెట్టు దిగి సారీ చెప్పటం కూడా మాస్ అన్నారు. ఆ కోణంలో బేబీ మంచి మాస్ మూవీఅన్నారు. యూత్ అందరికీ కనెక్ట్ అవుతుంద న్నారు. ప్రేమంటే ఏంటి? అని చెప్పే క్రమంలో దర్శకుడు సాయి రాజేష్ అన్న ఈకథను రాసుకున్నారని అన్నారు. ఆయన కోణంలోనే ప్రేమను చూపించబో తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ తదితరులు మాట్లాడారు.

# డాక్టర్ శివరాజ్‌కుమార్ 'ఘోస్ట్' టీజర్



కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ తన తాజా చిత్రం హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ ఘోస్ట్‌తో పాన్‌ఇండియా బరిలో దిగనున్నారు.. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించి తనకుంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ రాజకీయనేత, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు.. ఈచిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రతి ప్రచార చిత్రం అంచనాలు పెంచేసింది. . మేకర్స్ ఈచిత్రం నుంచి బిగ్ డాడీ టీజర్‌ను డాక్టర్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తాజాగా విడుదల చేశారు. శివరాజ్‌కుమార్ తన టెర్రిఫిక్ స్క్రీన్, ప్రెజెన్స్‌తో సూపర్ స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. అర్జున్ జన్య అందించిన పవర్‌ఫుల్ బ్యాగ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఫిల్మ్‌కు తగ్గట్టుగా లైటింగ్ మూడ్‌ను అందించిన సినిమాటోగ్రాఫర్ మహేష్ సింహా పని తనం ఆకట్టుకుంది. నిర్మాత సందేశ్ నాగరాజ్ అత్యంత భారీ వ్యయంతో ఈచిత్రాన్ని టాప్‌లెవల్‌లో నిర్మిస్తున్నారు. అనుపమ్‌ఖేర్,జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిస్, సత్యప్రకాష్, దత్తన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈచిత్రం దసరాకు ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'స్లమ్‌డాగ్ హజ్బెండ్' గీతం



సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం ' స్లమ్ డాగ్ హజ్బెండ్' చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తు న్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తు న్నారు. కంప్లీట్ కామికల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈచిత్రంలో బ్రహ్మాజీ, సప్తగిరి, కీలక పాత్రల్లో నటిస్తున్నా రు. ఈమూవీని జూలై21న రిలీజ్ చేయబోతున్నారు. సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈమూవీ నుంచి అదిరిపోయే పాటను మేకర్స్ రిలీజ్ చేయశారు. యూఆర్‌మై డిపీ అంటూ సాగే ఈ పాటను నేషనల్ క్రష్ రష్మిక మంద ్న రిలీజ్ చేశారు.. ఈ పాటను శ్రోతలను ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. సురేష్ గంగుల రాసిన ఈపాట, భీమ్స్ ఇచ్చిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. సాయిమాధవ్, స్వాతిరెడ్డి ఆలపించారు. ఈ పాటలో సంజయ్‌రావు స్టైలింగ్, ఆయన వేసిన స్టెప్పులు , ప్రణవి మానుకొండ లుక్స్ బాగున్నాయి.. చూస్తుంటే ఈ లిరికల్ వీడియోలో యూట్యూబ్‌లో కచ్చితంగా ట్రెండ్ అయ్యేట్టుగా ఉందని అంటు న్నారు.




న్యూ ఫొటోలుక్: జాన్వీకపూర్

# శ్రీసింహా కోడూరి 'ఉస్తాద్' గీతం



యంగ్ హీరో శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.. ఆగస్టు 12న గ్రాండ్ రిలీజ్ కానుంది.. వారాహి చలనచిత్రం, క్రిష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ల పై ఈచిత్రాన్ని మణిదీప్ దర్శకత్వం వహిం చారు.. రజనీ కొర్రపాటి, రాకేష్‌రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు.. తాజాగా చిత్రం నుంచి 'ఆకాశం అదిరే..' అనే వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఈ పాటను విడుదల చేశారు. సాంగ్ ఎనర్జిటిక్‌గా ఉంది.. ఎవరైతే బైక్స్‌న ఇష్టపడతారో వారందరికీ ఈ సాంగ్ నచ్చుతుందని అంటున్నారు. ఉస్తాద్ అనే తన బైక్‌న ఇష్టపడి హీరో గురించి ఈ పాటలో చూపించారు. అతను బైక్ రైడ్ ఎలా నేర్చుకున్నాడు? అతని జీవితంలో ఉస్తాద్ అనే బైక్ ఎలాంటి పాత్ర పోషించిందనే విషయాలను చక్కగా ఎలివేట్ చేశారు. లక్ష్మీ ప్రియాంక రాసిన ఈ పాటను కాలభైరవ, ఆదిత్య శ్రీరామ్ పాడారు.. ఇందులో శ్రీసింహా కోడూరి మూడు డిఫరెంట్ షేడ్స్‌లో కన్పించనున్నారు బలగం ఫేం కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్‌గా నటించింది. డిఫరెంట్ మూవీ , పరిమిత బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలకు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో ఉస్తాద్ నిర్మాతలు అదే నమ్మకంతో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇంకా ఈచిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, అను హాసన్, రవీంద్ర విజయ్, వెంకటేష్ మహా, రవి శివ తేజ, సాయికిరణ్ ఏడిద కీలకపాత్రల్లో నటించారు..

# 'గాండీవధారి అర్జున' టీజర్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్..కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో.. తనదైన శైలిలో మరోసారి మరో డిఫరెంట్ మూవీతో మన ముందుకు రాబోతున్నారు.. ఈసినిమాయే గాండీవధారి అర్జున.. ప్రవీణ్‌సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ పక్కా యాక్షన్ మోడ్‌లో ఆకట్టుకో బోతున్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది..



ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న ఈచిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను పూర్తి చేసుకోవటంలో బిజీగా ఉంది.. ఆగస్టు 25న సినిమాను విడుదల చేస్తున్నారు.. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రీటీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే వరుణ్‌తేజ్ మునుపెన్నడూ చేయని భారీయాక్షన్ సన్నివేశాల్లో నటించి నట్టు స్పష్టమవు తోంది.. ఆ యాక్షన్ సన్నివేశాలన చూస్తుం టే మహాభారతంలోని అర్జునుడి రథంలోని అశ్వాల శక్తి సామ ర్థ్యాలను తెలియ జేసేలా ఉంది.. అర్జునుడి రథ, ఓ పాత కారుని ప్రీటీజర్ లో గమనించవచ్చు. దాన్ని కంటిన్యూ చేస్తూ కొన్ని సన్నివేశాలను ఫ్లాషప్ రూపంలో చూపించారు. చివరిగా ఓ రైఫిల్ పట్టుకుని పొగలో ఎంట్రీ ఇస్తారు.. ఈ సీన్ కచ్చితంగా థియేటర్‌లోని ఆడియెన్స్‌కు ఓ విందులా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. వరుణ్‌తేజ్ కెరీర్‌లో అత్యంత భారీ చిత్రంగా యూరోపియన్ దేశాలతోపాటు యుఎస్‌లోనూ షూటింగ్‌ను హ్యూజ్ బడ్జెట్‌తో ఎస్వీసీసీ పతాకంపై బివిఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మిస్తున్నారు.

## 'హాస్టల్ డేస్' అంటేనే..అల్లరి..:



హాస్టల్ డేస్ ఫ్రాంచైజీ యొక్క హిందీ, తమిళ వెర్షన్‌లకు విస్తృత ప్రశంసలు లభించిన తర్వాత, ప్రైమ్ వీడియో మరియు టివిఎఫ్ హాస్టల్ డేస్ పేరుతో తెలుగులో సిరీస్‌ను తీసుకురావటానికి సిద్ధంగా ఉంది.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు వీక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. మళ్లీ మన స్కూల్‌డేస్ జ్ఞాప కాలను దగ్గర చేయటానికి ఈ సిరీస్ మన ముందుకు రాబోతోంది.. ఆదత్య మండల దర్శకత్వం వహించిన , ఐదు ఎపిసోడ్‌ల సిరీస్ భావోద్వేగాలు, నాటకం వినోదం, నవ్వు మరియ అమూల్యమైన జీవిత పాఠాలతో కూడిన కథను చూపి స్తుంది.. ఈ కథను రాయటానికి తన హాస్టల్ అనుభూతులను గురించి చెప్పారు. నాకు కూడ హాస్టల్ రోజులు ఎలా ఉంటాయో తెలుసు.. ఆ ఎక్స్‌పీరియన్స్ చాలా ఇష్టపడ తాను.. అని అన్నారు.. హాస్టల్ అంటేనే గుర్తుకొచ్చేది గ్యాంగ్ అన్నారు. నేటితరం విద్యార్థులు ఉన్నత విద్యా ప్రపంచంలోని ట్రెండ్ సెట్టర్స్, ఫ్రెండ్‌షిప్, బ్రదర్ హుడ్, సిస్టర్ హుడ్‌ను ఈ సిరీస్ స్పొట్రై చేస్తూ కాలేజీ అనుభూతులకు చాలా దగ్గరగా ఉంటుందన్నారు. ఇదివరకే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన నాలాంటి వారికి ఇది ఈసిరీస్ మళ్లీ ఆ బెస్ట్ డేస్‌కి తీసుకెళ్తుందన్నారు.

# 'నాయకుడు' యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ: హీరో ఉదయనిధి స్టాలిన్



ఉదయనిధి స్టాలిన్ పొలిటికల్, యాక్షన్ డ్రామా మూవీ మామన్నన్.. రెడ్ జెయింట్ మూవీస్ పతాకంపై ఉదయనిధి స్టాలిన్ స్వయంగా నిర్మించారు. ఈచిత్రానికి మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే తమిళనాడులో విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తెలుగులో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైజలి., సురేష్ ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని నాయకుడు పేరుతో విడుదల చేస్తున్నారు. ఈనెల 14న ఈచిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా స్టాలిన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఈచిత్రాన్ని మల్టీ లాంగ్వేజెస్ కోసం రూపొందించాలని ప్లాన్ చేయలేదు. తమిళంలో ఓ సినిమా చేయాలనుకున్నాం. తెలుగులో నా గత చ్రిరాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు.. అందుకే ఈచిత్రాన్ని తమిళంలో మాత్రమే విడుదల చేయాలనుకున్నాం.. ఈచిత్రం తమిళంలో మంచి వసూళ్లను సాధించటంతో తెలుగు హక్కుల కోసం మమ్మల్ని సంప్రదించినపుడు తెలుగులో కూడ మంచి వసూళ్లు సాధిస్తుందని భావించాం.. ఇది చాలా మంచి కథ.. సమాజంలో సామాజిక న్యాయం , ప్రజల మధ్య సమానత్వం గురించి ఇందులో చర్చించాం.. పొలిటికల్ డ్రామా యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ, తెలుగు ప్రేక్షకులకు కూడ బాగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నాం.. ఈ రోజుల్లో సోషల్ మీడియా కారణంగా సినిమా అభిమానులందరికీ అన్ని భాషల కంటెంట్ గురించి బాగా తెలుసు.. ఒక భాషలో పాజిటివ్ టాక్ వస్తే ఇతర భాషల సినిమాలను చూసేందుకు ప్రేక్షకులు ఉత్సాహం చూపుతున్నారు. ఈసినిమా డబ్బింగ్ కోసం తెలుగు నుంచి చాలా ఆఫర్లు వచ్చాయి.. తెలుగులో అగ్ర నిర్మాతలు,డిస్ట్రిబ్యూటర్లుగా ఉన్న ఏషియన్,సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా సినిమాను విడుదల చేయటం చాలా ఆనందంగా ఉంది. మొదట్లో కథ వినగానే చాలా ఆసక్తి కలిగింది. నా గత చిత్రాలన్నీ కామెడీ, డ్రామా అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్లు. కమల్‌హాసన్‌గారి ప్రొడక్షన్‌లో నేను ఓసినిమా చేయాల్సి ఉంది.. ఆ సమయంలో సినిమాల గురించి తప్పుకునే ఆలోచన లేదు. కర్మన్ విడుదలయ్యాక మారి సెల్వరాజ్‌కి ఫోన్ చేసి ఆయనతో కలిసి పనిచేయాలనుకుంటున్నానని చెప్పాను. తనకు చాలా కమిట్‌మెంట్స్ ఉన్నాయని చెప్పారు. నేను సినిమాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నపుడు నా చివరి సినిమాను బలమైన కథతో మారితో చేయాలనుకున్నాను.

# జిఎ2 పిక్చర్స్ కొత్త చిత్రం ప్రారంభం

బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన జిఎ2 పిక్చర్స్ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించటంలో ఎపుడూ ముందుంటుందనే సంగతి తెలిసిందే.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో వరుస హిట్ చిత్రాలను సొంతం చేసుకుంటున్నారు నిర్మాత బన్నీవాసు.తాజాగా జిఎ2



పిక్చర్స్ ప్రొడక్షన్ నెం9 మూవీ అన్నపూర్ణ గ్లాస్‌హౌస్‌లో లాంఛనంగా ప్రారంభమైంది..పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈమూవీలో నార్నే నితిన్ హీరోగా నటిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రముఖ దర్శకుడు చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. డైరెక్టర్ మారుతి స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు వర్క్‌చేయబోతున్నారు. నార్నే నితిన్ హీరోగా నటిస్తున్న రెండో సినిమా ఇది..నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది.. అంజిబాబు కంచిపల్లి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు.

